కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్,వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 23, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 50, కాకర 35, బీర 35, క్యాలీఫ్లవర్18, క్యాబేజీ 18, క్యారెట్ 35. దొండ 28, ఆలు 28, ఉల్లి 24, గోకర 40, దోస 23, సొర 11, పొట్ల 18, అరటి 09, చిక్కుడు 70, అర్వి 43, మునగ 40, చిలగడదుంప 70, బీట్‌రూట్ 21, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 90, క్యాప్సికమ్ 55. ఈ ధరలు మంగళవారం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

నేడు శ్రీసుదర్శన నారసింహ హోమం

మన్సూరాబాద్: డివిజన్ పరిధి విజయశ్రీ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో నరసింహ జయంతిని పురస్కరించుకుని ఆలయంలో శ్రీసుదర్శన నారసింహహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే ఈ వేడుకకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, పలు మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతాయని డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

- ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఐఎస్‌సదన్ మెయిన్ రోడ్, పరిసర ప్రాంతాలు
- ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, ఇంద్రానగర్, డీబీఆర్ డయాగ్నస్టిక్ సెంటర్, దిల్‌సుఖ్‌నగర్ డిపో, లక్ష్మి మోటార్స్, మారుతీ మందిర్, దిల్‌సుఖ్‌నగర్ మెయిన్‌రోడ్ పరిసర ప్రాంతాలు.
- ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మూసారాంబాగ్, జ్ఞాన్‌దీప్ టవర్స్, ఆండాళ్ నిలయం, దిల్‌సుఖ్‌నగర్ రోడ్, ఎస్‌బీఐ కాలనీ పార్క్, నోబుల్ డిగ్రీ కాలేజ్ పరిసర ప్రాంతాలు.
- మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు...ఎస్‌బీహెచ్ కాలనీ, భవానీనగర్, హనుమాన్ టెంపుల్, మనోరమ ఐటీఐ, విద్యుత్‌నగర్, కుమారస్వామి టెంపుల్, పంచఫార్మా ఎస్ఐ, అడ్డగుట్ట, వాంబే కాలనీ, భవానీమాతా టెంపుల్.
- సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు...సాకేత్ డిగ్రీ కాలేజ్, సాయి డిగ్రీ కాలేజ్, సంతోషి మాతా టెంపుల్ ఏరియా, దిల్‌సుఖ్‌నగర్ బస్‌డిపో పరిసర ప్రాంతాల్లో కరెంట్ ఉండదని డీఈ తెలిపారు.

పరమేశ్వర కాలనీ అధ్యక్షుడిగా వెంకన్నగౌడ్



హయత్‌నగర్: హయత్‌నగర్ డివిజన్‌లోని పరమేశ్వర కాలనీ రెసిడెన్స్ అసోషియేషన్ అధ్యక్షుడిగా సుంకరి వెంకన్నగౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కాటెపల్లి ముత్తయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా అక్కి రమేష్, కోశాధికారిగా రాపోలు జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు.

రామ్మోహన్‌గౌడ్‌కు పలువురి జన్మదిన శుభాకాంక్షలు



అన్నదాన వితరణ చేస్తున్న లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్

చంపాపేట: బీఎన్‌రెడ్డి డివిజన్ సాహెబ్‌నగర్ దుర్గాస్థలి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం స్థానిక కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో ముద్దగోని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, నాగరాజు, హరినాథ్, నరేందర్, నాయకులు శేఖర్, నాగమణి, అరుణ, స్వప్న, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


నూతన కమిటీ ఎన్నిక



శేఖర్‌రెడ్డి

మన్సూరాబాద్: శ్రీ సరస్వతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్.శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగేందర్‌రెడ్డి, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జుమ్మికలాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెణుగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్‌రెడ్డి, సహాయ కోశాధికారిగా రవిలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన వెంకట్‌రెడ్డి తెలిపారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



తుక్కుగూడ: జిన్నాయిగుట్ట ఛత్రగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం నవకళశ స్థాపనం, ధ్వజారోహణం, పూర్ణాహుతి, యజ్ఞయాగాలు, స్వామివారికి చందనం, ప్రత్యేక అలంకరణ వంటి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాల ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శిథిల భవనాలను గుర్తించండి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



తుక్కుగూడ: ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీ వ్యాప్తంగా పాత, శిథిలావస్థ గృహాలను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. రోడ్లు, వీధుల్లో వర్షపు నీరు నిల్వకుండా చూడాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ భార్గవ్‌రెడ్డి, టీపీఎస్ వెంకటరఘునాథ్, మల్లేశ్, వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు..

జనానికి అవస్థలు



హస్తినాపురం డివిజన్ విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో కంకర పోసి వదిలేసిన రోడ్డు



శనివారం కురిసిన వర్షానికి కొట్టుకుపోయిన కంకర

హస్తినాపురం: ఇటీవల కురిసిన అకాల వర్షం వల్ల వరదనీటి ముంపు సమస్య ఎలా ఉన్నా అసంపూర్తిగా ఉన్న పనుల కారణంగా తాము అవస్థలు పడుతున్నామని హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఆయాకాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం డివిజన్ పరిధిలో గల వివిధ ప్రాంతాలలోని కాలనీలలో రోడ్డు పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయడంలేదని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో గత రెండు నెలల క్రితం కాలనీలోని అంతర్గత రోడ్లు వేసేందుకు పనులు ప్రారంభించగా కాంట్రాక్టర్ కేవలం రోడ్డుపై కంకరపోసి వదిలివేయడంతో కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసుల వాపోతున్నారు. గత రెండు నెలలుగా కాలనీలో రోడ్డుపై పోసిన కంకర మూలంగా తరచూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కనీసం రోడ్డుపై ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని, కాలినడకన కూడా నడవలేని పరిస్థితి నెలకొన్నదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కాలనీలో నెలకొన్న ఇబ్బందుల గురించి సంబంధిత శాఖ అధికారులకు వివరించినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా సంబంధింత శాఖ ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను స్వయంగా సందర్శించి వాటిని పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



భూగర్భ డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి

చైతన్యపురి: భూగర్భ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేసి కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని సంస్కృతి స్కూల్ నుంచి నేతాజీనగర్ వరకు రూ. 10 లక్షల జీహెచ్‌ఎంసీ నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాలనీలో 10 అంగుళాల డ్రైనేజీ పైపులతో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ కౌశిక్, నేతాజీనగర్ కాలనీ అధ్యక్షుడు మూర్తియాదవ్, స్థానిక నాయకులు ఏనుగు శ్రీధర్‌రెడ్డి, రఘునందన్ జోషి, టింకు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా బీరప్పస్వామి కల్యాణం



కల్యాణమహోత్సవం

మన్సూరాబాద్: పెద్దచెరువు సమీపంలోని బీరప్పస్వామి దేవాలయ బ్రహోత్సవాలు గత ఐదు రోజుల నుంచి ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం కామరాతిదేవి-బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఆదివారం సాయంత్రం స్వామి బోనాల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కర్రె శంకర్ పెద్దకురుమ, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నర్రి రామలింగం చలోజీ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు

కరాటేలో సలోమికి గోల్డ్ మెడల్



కాప్రా: అంతర్జాతీయ కరాటే పోటీల్లో కాప్రాకు చెందిన సలోమి గోల్డ్ మెడల్ సాధించింది. మనోహర్ పారికర్ గోవా ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహించారు. పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి కాప్రా డివిజన్ గాంధీనగర్‌కు చెందిన కురునెల్లి సలోమి పాల్గొన్నారు. అండర్-17 విభాగంలో సలోమి గోల్డ్ మెడల్‌తో పాటు మహిళా ఛాంపియన్‌షిప్ కూడా కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన సలోమిని యూనివర్సల్ 369 షోటోఖాన్ కరాటే అసోసియేషన్ డైరెక్టర్ సాయికుమార్, నేపాల్ మాస్టర్స్, గ్రాండ్ మాస్టర్ సత్యశంకర్, మాస్టర్స్ కేశవ్ గౌడ్, చందర్ యాదవ్, దయాకర్‌తో పాటు తెలంగాణకు చెందిన పలువురు మాస్టర్లు అభినందనలు తెలిపారు.

ఐక్యతతో హక్కులు సాధించుకుందాం



రామంతాపూర్: చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ సోమవారం స్థానిక శ్రీనగర్‌కాలనీలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సభ్యులందరూ ఐక్యంగా హక్కులు సాధించుకుందామన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం అందిస్తున్నందుకు ఆయనకు అసోసియేషన్ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరుణ యాదవ్, ఉపాధ్యక్షులు జాకీర్, కమిటీ మెంబర్స్ అనంతరెడ్డి, మధు, చందు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఓయూ వీసీ పదవీ కాలం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ వీసీ ప్రొ.రవీందర్ పదవీ కాలం (21న) నేటితో ముగియనుంది. మూడేళ్ల క్రితం వీసీగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన క్యాంపస్‌లోని వైస్ ఛాన్సలర్ నివాసంలో ఉంటూ 21 పాయింట్ ఫార్ములతో నిత్యం వర్సిటీ అభివృద్ధికి పాటు పడ్డారు. కాంట్రాక్టు అధ్యాపకులు, ఉద్యోగుల బదిలీ విషయంతో కొంత వివాదం తలెత్తినా వారి సేవలు మెరుగు పడ్డాయి. సకాలంలో వేతనాలు అందిస్తూ ఉద్యోగుల మన్ననలను పొందారు. పీహెచ్‌డీ విద్యార్థులకు వన్ టైమ్ ఛాన్స్ ఇచ్చి వందలాది మంది పూర్వ విద్యార్థులకు డాక్టరేట్ డిగ్రీలను అందుకునేలా అవకాశం కల్పించారు. హాస్టల్ సమస్యలు లేకుండా చేసి విద్యార్థినులకు క్యాంపస్‌లో ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారు.100 ఏళ్ల పైలాన్ నిర్మాణం, కొత్త హాస్టల్స్, ఇతర భవనాలను నిర్మించారు. కొన్ని కఠిన నిర్ణయాలతో వివాదాలు చెలరేగినప్పటికి ఉద్యోగ నియామకాలు మినహా ఓయూ అభివృద్ధికి ఇతర వీసీల కన్నా వినూత్నంగా సేవలందించి వీసీగా ప్రొ.రవిందర్ మంచి పేరు తెచ్చుకున్నారు.

సైదాబాద్‌లో యువకుడి అదృశ్యం

సైదాబాద్: కుటుంబసభ్యులతో కలిసి ఇంట్లో నిద్రించిన యువకుడు ఉదయం కనిపించకుండా పోయాడు. సైదాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సుబ్రమణ్యనగరలో నివసించే ఎల్లమ్మ మనమడు గణేష్ (22) ఇంట్లోనే ఉంటూ పోటీ పరీక్షలకు చదువుకుంటున్నాడు. శనివారం రాత్రి అతను స్నేహితుడి వద్దకు వెళతానంటే నాయనమ్మ మల్లమ్మ వద్దని వారించింది. దాంతో అతను రాత్రి ఇంట్లోనే నిద్రించాడు. ఆదివారం ఉదయం ఇంట్లో గణేష్ కనిపించక పోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుంది. స్నేహితులను వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు. సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తాను మరణిస్తూ ఐదుగురి జీవితాల్లో వెలుగులు



ఉమా (ఫైల్)

మన్సూరాబాద్: తాను మరణిస్తూ ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపింది ఓ మహిళ. ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపిన మేరకు.. నల్లగొండ జిల్లా మోతే మండలం తుమ్మగూడెం గ్రామానికి చెందిన ఉబ్బిపెల్లి ఉమా(33)ను ఈ నెల 16న రాత్రి ఎన్టీఆర్‌నగర్ వద్ద రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన ఉమాను ఎల్‌బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్సను అందించారు. చికిత్సకు స్పందించక పోవడంతో ఈ నెల 18న బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. విషయం తెలుసుకున్న జీవన్‌దాన్ ప్రతినిధులు ఉమా భర్త మధుసూదన్‌తో పాటు కుటుంబసభ్యులకు అవయవదానంపై అవగహన కల్పించారు. దీంతో ఈ నెల 19న అవయవదానం చేశారు. లివర్, రెండు కిడ్నీలు, రెండు కార్నియాలను జీవన్‌దాన్ సంస్థకు ఉమా కుటుంబసభ్యులు దానం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నాగోలు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. చంపాపేట యాదగిరి నగర్‌కు చెందిన సాయి చరణ్‌గౌడ్ మూడు రోజుల క్రితం ఎల్‌బీనగర్ చిత్రాలేవుట్ కాలనీ కమాన్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈప్రమాదంలో సాయి చరణ్‌గౌడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యులు సోమవారం ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన చెట్లను తొలగించరా..?

రామంతాపూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులు రామంతాపూర్‌లోని పలుబస్తీలు, కాలనీల్లోని అంతర్గత ప్రధాన రహదారుల్లో చెట్లు కూలిపోయాయి. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నా జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వర్షాలకు స్థానిక గోఖలేనగర్ రహదారిలో భారీ చెట్టు కూలిపోయింది. దాన్ని ఇంత వరకు తొలగించకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం అందించినా నిర్లక్ష్యంతో పట్టించుకోకపోవడం దారుణమని స్థానిక బీజేపీ సీనియర్ నేత నాసు సతీష్ వాపోయారు. వెంటనే కూలిన చెట్లను తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

చిరు వర్షానికే ఛిద్రమైన రోడ్లు



నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో పరిధిలోని వివిధ డివిజన్ పరిధిలో నగరంలో కురుస్తున్న చిరు వర్షానికి లోతట్టు ప్రాంతాలలోని రోడ్లు జలమయ య్యాయి. ఎల్‌బీనగర్ పరిధిలోని నాగోలు డివిజన్ సాయినగర్ కాలనీ, అయ్యప్పనగర్, మల్లికార్జున్‌నగర్, మాన్సురాబాద్, చంపాపేట, కొత్తపేట పరిధిలోని ప్రధాన రహదారి మధ్యలో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో రోడ్లు పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. నాగోలు బండ్లగూడ రేడియల్ రోడ్డు పూర్తి పాడైపోయింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసినప్పుడల్లా ఈ సమస్యతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఆనంద్‌నగర్, బండ్లగూడ, ఇంద్రప్రస్థకాలనీ చౌరస్తాలో రోడు మీద పెద్ద ఎత్తున్న గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు, పాదచారులు ప్రమాదాల బారినపడుతున్నారు. గత కొన్నేళ్లుగా సమస్య ఈ విధంగానే ఉన్న ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానిక కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబేయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



బండ్లగూడ చౌరస్తాలో గుంతలుగా మారిన రోడ్డు..

జూన్ 20 లోపు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి

– కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



స్థానిక నాయకులతో పనుల విషయమై చర్చిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: వచ్చే జూన్ 20 లోపు రూ. 1.90 కోట్ల నిధులతో పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయనున్నామని, ఇందుకు సంబంధించి నిధులు మంజూరయ్యాయని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ నుంచి పలు కాలనీల మీదుగా అనురాధా కాలనీ హెచ్‌పీ పెట్రోల్ బంక్ వరకు నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ సర్కిల్ ఏఈ ప్రజ్ఞ, పలు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో ఆయన పర్యవేక్షించారు. గతంలో క్రిస్టియన్ కాలనీ నుంచి అనురాధా కాలనీ వరకు రెయిన్ వాటర్ పైప్ లైన్ కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టారని, ప్రస్తుతం ఆ రోడ్లలో సీసీ రోడ్డును తిరిగి నిర్మించడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు రాజిరెడ్డి, నర్సిరెడ్డి, హరిందర్‌రెడ్డి, నవీన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సౌభాగ్యానికి గృహిణుల కృషి అమోఘం



కళాకారులను సన్మానించిన సంస్థ ప్రతినిధులు

సైదాబాద్: సెలవు తీసుకోకుండా ప్రతీ క్షణం శ్రమిస్తూ తమ కుటుంబాలకు సుఖసంతోషాలను అందిస్తున్న గృహిణులు సామాజిక సౌభాగ్యానికి చేస్తున్న కృషి అమోఘమని హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి పేర్కొన్నారు. హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా, వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని భక్తసమాజంలో శ్రామిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ, అంతర్జాతీయ వృద్ధి కోసం శ్రమజీవుల కీలక కృషికి గుర్తింపుగా మే మాసం నిలుస్తుందన్నారు. అనంతరం కవులు, కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో గొర్తి వెంకటలక్ష్మి, డాక్టర్ లక్ష్మణాచార్యులు, వెంకటలక్ష్మి, ఎంఎం ప్రసాద్, సుబ్బలక్ష్మి, అరుణ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం

బడంగ్‌పేటకు తరలింపు



బాలాపూర్ నూతన తహసీల్దార్ కార్యాలయం

బడంగ్‌పేట్: ఎన్నోరోజులుగా ఎదురుచూసున్న బాలాపూర్ తహసీల్దార్ అండ్ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎట్టకేలకు సోమవారం బడంగ్‌పేటకు షిఫ్ట్ అయ్యింది. తెల్లవారు జామునే తహసీల్దార్ మాధవిరెడ్డి, డీటీ మణిపాల్‌రెడ్డి బడంగ్‌పేటలోని పాత మున్సిపల్ కార్పొరేషన్‌లో పూజలు నిర్వహించారు. కందుకూర్ ఆర్డీఓ సురజ్ కుమార్ ముఖ్యులుగా విచ్చేసి బడంగ్‌పేటలో కొత్తగా ఏర్పాటు చేసిన బాలాపూర్ కార్యాలయాన్ని పరిశీలించారు. వసతులను గదుల కేటాయింపులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో మేయర్ చాంబర్‌ను తహసీల్దార్ చాంబర్‌గా, టీపీఓ సెక్షన్ గదిని డీటీ కార్యాలయంగా మార్చుకుని పూజలు నిర్వహించారు. పై అంతస్తులో గతంలో కమిషనర్ చాంబర్‌ను రెవెన్యూ రికార్డులు భద్రపరిచే గదిగా మార్చారు. మేనేజర్, ఆర్ఐ గదులను గిర్దావర్‌కు, వచ్చిన ఫైళ్లను చెకింగ్ చేసి ఓకే చేసే సెక్షన్‌గా సిబ్బందికి, జూనియర్, సీనియర్ అధికారుల సెక్షన్ సిబ్బందికి మార్పులు చేశారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌కు వాడుకునే సమావేశ మందిరాన్ని అలాగే ఉంచి సౌకర్యాలు సమకూరిన తర్వాత రెవెన్యూ అత్యవసర మీటింగ్‌లకు వాడనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో గతంలో మున్సిపల్ బిల్లులు కట్టుకునే చోటును ఇన్‌వార్డుగా వాడుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇకనుంచి రెవెన్యూ సేవలు, అర్జీలు, ఎమర్జెన్సీ ఫిర్యాదులు, ఇతర దరఖాస్తులను బడంగ్‌పేట్ పాత మున్సిపల్ కార్యాలయం నుంచే కొనసాగుతాయని తహసీల్దార్ మాధవిరెడ్డి తెలిపారు. మండల పరిధి కిందకు వచ్చే బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

కార్యాలయాన్ని తరలించొద్దు

పహాడీషరీఫ్: బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని బాలాపూర్ గ్రామంలోనే యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్ కోరారు. జల్‌పల్లిలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని బడంగ్‌పేటకు తరలించాలన్న ఆలోచన పట్ల రెవెన్యూ అధికారులు పునరాలోచించాలన్నారు. అలా తరలించినట్లయితే జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రజలకు దూరభారం అవుతుందన్నారు. దీంతోపాటు పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు కలిగిన ఈ ప్రాంతంపై రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కూడా కరువయ్యే అవకాశం ఉంటుందన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: 11 కేవీ చంగిచర్ల ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మేడిపల్లి హరినాథ్ సగ్గు తెలిపారు. పీఅండ్‌టీ కాలనీ, కమలానగర్, విశ్వం విహార్ కాలనీ, సుమా రెసిడెన్సీ, గురు ఎన్‌క్లేవ్, ఎస్‌వీ కాలనీ, ఎంకేబీఆర్ ఫంక్షన్ హాల్, శ్రీసాయినగర్ ఈస్ట్, సూర్యోదయ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలు గణేష్‌నగర్, ఇందిరానగర్, బృందావన్ కాలనీ, వీఎస్ఎస్‌డీ నగర్, శ్రీమాతా అరవింద కాలనీ, సాయి రెసిడెన్సీ, వెంకటాద్రినగర్, ఆదర్శనగర్, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదన్నారు.

మల్లాపూర్: మల్లాపూర్ నోమా 11 కేవీ ఫీడర్, 33/11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దత్తాత్రేయ నగర్, గోకుల్‌నగర్, చాణిక్యపురి కాలనీ, బాబానగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ క్రిష్ణయ్య తెలిపారు.